జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 29, ఏప్రిల్ 2025
www.prajajyothinews.com



# జానారెడ్డి తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



**హాలియా,ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) :** మాజీ సీఎల్పీ నేత ఏఐసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డి ఇంటికి సీఎం రేవంత్ రెడ్డి సోమవారం వెళ్లారు. ఆపరేషన్ కగార్ మావోలతో శాంతి చర్చలు కాల్పుల విరమణ తదితర అంశాలపై జానారెడ్డి తో చర్చించినట్లు సమాచారం. ఇట్టి విషయాలపై ఆదివారం పీస్ కమిటీతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమైన సంగతి తెలిసిందే. గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం ఉన్న జానారెడ్డి సలహాలు సూచనలు తీసుకుంటామని పేర్కొన్నారు. అందులో భాగంగానే సోమవారం జానారెడ్డిని కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఇరువురు మధ్య శాంతి చర్చల అంశంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు ఆదివారం వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ సభలో కెసిఆర్ ప్రసంగించిన అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. మావోయిస్టుల మధ్య కాల్పుల విరమణ శాంతి చర్చల అంశంపై జానారెడ్డి సలహాలు తీసుకొని తదుపరి కేంద్రానికి ఏ విధంగా విన్నవించాలని అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. భేటీ అనంతరం సీఎం రేవంత్ మాట్లాడుతూ మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



## ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన

# ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

- ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు 1800 కోట్ల రూపాయల మంజూరు
- ఎక్కువ శాతం పేద ప్రజలకు ఉపయోగపడే పథకం సన్నబియ్యం పథకం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అతి త్వరలో అందిస్తాం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా తో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు,6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన

వివరాలు 3లో..



**నల్గొండ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా తో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు,6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. అంతేకాక 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేశారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను తిలకించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇరిగేషన్ పనులు చేపట్టలేదని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి రైతులు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు

# అమరవీరుల స్మారక భవనాన్ని కోమటి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో పునర్నిర్మాణం



4లో..

# రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

- -రైతులకు శాశ్వత భూ సమస్యల పరిష్కారానికై భూభారతి చట్టం
- -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



వివరాలు 5లో..

## వెలిమినేడు బస్ స్టాప్ వద్ద అన్ని బస్సులు ఆపాలి



**చిట్యాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి)** వెలిమినేడు ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆర్టీసీ ఎండి సజ్జనార్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను కలిసి బస్టాప్ వద్ద ప్రయాణికుల బాధలు వివరించి మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం మాట్లాడుతూ గతంలో గ్రామంలో రాత్రి సమయంలో గ్రామంలో బస్సు బస చేసేది ఇప్పుడు ఆ బస్సును పునరుద్ధరించాలని సూర్యాపేట మిర్యాలగూడ నల్లగొండ డిపోల ఎక్స్ ప్రెస్ లు బస్టాప్ వద్ద ఆపడం లేదు చౌటుప్పల వరకు వస్తున్న దిల్సుఖ్ నగర్ డిపో బస్సులను చిట్యాల వరకు పొడిగించాలని అన్నారు.

## ప్రజావాణికి 80 దరఖాస్తులు

**- ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**- అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని సమావేశ మంది రంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్య క్రమంలో 80 దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అత్యధికంగా భూ సమస్యల పై,హౌజింగ్ పై దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.తాసీల్దార్లు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొ న్నారు.వివిధ శాఖలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కువగా ఉన్నవని,వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి దరఖాసులలో భూ సమస్యల పై 32,హౌజింగ్ 10,మున్సిపాలిటీ 6,డి ఆర్ డి ఏ 4,డి డబ్ల్యు ఓ 3 ఇతర శాఖలకు సంబందించినవి 25 మొత్తం 80 దరఖాస్తులు వచ్చినవని వీటిని త్వర తగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ శిరీష,కలెక్టరేట్ ఎలక్షన్ సూపరిండెంట్ శ్రీనివాసరాజు,డీఎస్ఓ రాజేశ్వర రావు,డి ఏం హెచ్ ఓ కోటాచలం,డీ బ్ల్యూఓ నరసింహారావు,ఎస్ సి కార్పొరేషన్ సంక్షేమ అధికారి లత,ఎల్డియం బాపూజీ,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,సీపీఓ కిషన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు**

**ర్యాలీ సందర్భంగా పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల**




**నల్గొండ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణ సమీపంలోని మర్రిగూడ బైపాస్ వద్దజై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీలో నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వలిగొండ ఏప్రిల్28( ప్రజా జ్యోతి న్యూస్):** మండల పరిధిలోని వేములకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-1994 వ సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలతో సన్మానం చేసి మెమొంటోళ్లు అందజేశారు. ఉపాధ్యాయులు ఆనాటి తరగతి గదిలో జరిగినటువంటి జ్ఞాపకాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు తమ పిల్లలపట్ల మరిన్ని సూచనలు అందించారు. విద్యార్థులు కూడా చిన్ననాటి స్మృతులను అధ్యాపకులతో పంచుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి విద్యార్థిని విద్యార్థులు చూపించిన ప్రేమ అనురాగాలు ఈనాటి విద్యార్థులలో కరువైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాటి రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వెంట పరిగెత్తేవారని నేటి కాలంలో విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు పరిగెడుతున్నారని గుర్తు చేశారు. అనంతరం ఆటపాటలతో కార్యక్రమంలో ఆనందకరంగా అట్టహాసంగా విద్యార్థిని విద్యార్థులు తమ యొక్క అనుభవాలను పంచుకుంటూ 31 సంవత్సరాల తర్వాత కలిసుకునందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయోధ్య రామయ్య,సోమయ్య,కృష్ణారెడ్డి,ధర్మయ్య,మల్లయ్య,యాదయ్య విద్యార్థులు అరూర్ కిషన్,బచ్చు నర్సింహా,కొత్త నర్సింహా,పొగులకొండ హరికృష్ణ,కాడిగళ్ల రమేష్,అంబటి నర్సింహా,చిలుముల శ్రీనివాస్ రెడ్డి,ఎస్ శేషు,ధర్మాచారి,చెక్క శ్రీను,అంబటి గోపాల్,బాతరాజు బలరాం,కొవ్వాకుల నర్సింహా,బోడ మార్కండేయ,బత్తుల గంగరాములు,అరిచెర్లపలి నర్సింహా చారి,టి మల్లేశం,మోగిలిచెర్ల శ్రీను,నూతనగంటి రవీందర్,గడ్డం భాస్కర్,ఫైళ్ల రమేష్,జక్కల లింగయ్య,బీసు శ్రీను,జె శ్రీధర్,అంబటి యాదగిరి,ఫైళ్ల సత్యనారాయణ,కృష్ణ,కేశిరెడ్డి అమిత,జహేదా బేగం,రాధ,బొద్రబోయిన సుజాత,కప్పల మంగమ్మ,గూడెల్లి నీరజ,శారద,రాణి,కోయిగూరి మహాలక్ష్మి,చిలుముల జ్యోతి,డి మంగమ్మ,మంజుల,జక్కల అలివేల తదితరులు పాల్గొన్నారు.

# లోతుకుంట ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతన్నల ధర్నా

**- ధర్నాకు మద్దత్తుగా పాల్గొన్న సిపిఎం**



**వలిగొండ ఏప్రిల్28(ప్రజాజ్యోతి న్యూస్):** లోతుకుంట ఐకెపి కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. సోమవారం లోతుకుంటకు చెందిన రైతులు నిల్వ ఉన్న దాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ భువనగిరి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులకు మద్దతుగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం ప్రారంభం చేసిన ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అకాల వర్షం వల్ల రైతన్నలు నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రభుత్వం వెంటనే కొనుగోలను ప్రారంభించి రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని ,మండల వ్యాప్తంగా హమాలీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఏర్పడుతున్నాయని వెంటనే హమాలీల కొరతను నివారించాలని లారీల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు కలుకూరి రామచందర్, వలిగొండ పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,రైతులు రాచకొండ కిష్టయ్య,శీల పాండు,తోటకూరి ఇస్తారి,రాచకొండ సత్తయ్య, సంకబుడ్డి శ్రీను, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు

## మే 4న కాంగ్రెస్ సంబరాలు కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలి..!

**- మంగ్లీ పాట, టివి నటుల ఆటతో చేసిన అభివృద్ధి, సంక్షేమం పై ప్రచారం**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):** గడిచిన 16 నెలల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాల అమలు,అభివృద్ధిపై ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్థానిక ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ సంబరాలు కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలన్నారు మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్ గుండు నరేందర్ గౌడ్ లు. సోమవారం స్థానిక కార్యాలయంలో కాంగ్రెస్ సంబరాల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను టిఆర్ఎస్ సర్కార్ ఆగమాగం చేసిందన్నారు. టిఆర్ఎస్ ను ఛీ కొట్టి కాంగ్రెస్ కు పట్టం కట్టిన ప్రజలకు 16 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. చేసిన అభివృద్ధిని ప్రచారం చేసుకోకపోవడంతో ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నా రు. వాటిని తిప్పి కొట్టేందుకు తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వినూత్న ఆలోచన మేరకు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎన్ఎస్పి క్యాం గ్రౌండ్లో మే 4వ తారీఖున కాంగ్రెస్ సంబరాలు కార్యక్రమం నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ, జానపద గాయని మంగ్లీ, బుల్లితెర నటీనటులతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సందడి చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎస్. కే. జిందా, ఆవుల దేవేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ఇజ్రాయిల్, శంకర్ రెడ్డి, పోలగాని వెంకటేష్ గౌడ్, శంకర్ నాయక్, దండ ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మచ్చ వెంకన్న, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంఘం డైరీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** మండల పరిధి అట్లూరు గ్రామంలో కోదాడ పట్టణ చెందిన సంఘం డైరీ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంద పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా జోనల్ హెడ్ కె నాగ ప్రభు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు చేసుకోవాలని సూచించారు. తమ సంఘం లేని తరఫున పశువులకు భీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోవైద్యుల యశ్వంతరావు ప్రదీప్ ఉమామహేశ్వరరావు. కోదాడ ప్లాంట్ మేనేజర్ డి వరప్రసాద్ సూపర్వైజర్ రమేష్ రామకృష్ణ ఏజెంట్ కృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు.



# ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

**ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం**

**డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు 1800 కోట్ల రూపాయల మంజూరు**

**ఎక్కువ శాతం పేద ప్రజలకు ఉపయోగపడే పథకం సన్నబియ్యం పథకం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అతి త్వరలో అందిస్తాం**

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనాతో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు, 6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన**

**నల్గొండ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో చేపట్టిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా తో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు,6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే పునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. అంతేకాక 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేశారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను తిలకించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం నల్గొండ జిల్లాలో ఎలాంటి ఇరిగేషన్ పనులు చేపట్టలేదని తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి రైతులు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు మొదలుపెట్టామన్నారు. అలాగే హై లెవెల్ కెనాల్ కు 442 కోట్లు మంజూరు చేశామని, పిల్లాయ పల్లి కాలువ, శివన్న గూడెం నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ తప్పనిసరిగా మంజూరు చేస్తామని ప్రకటించారు. మూసిని పునరుద్ధరణ చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులకు మేలు చేస్తామన్నారు. తమ హయాంలోనే ఎస్ఎల్బిసిని పూర్తిచేస్తామని తెలిపారు. దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు, మరో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తిచేస్తామని, అలాగే ఐటిపాముల లిఫ్ట్ పనులు కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మేలు చేసే నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి అతి త్వరలోనే స్టేజి వన్ ద్వారా సాగు నీరు ఇస్తామన్నారు. అలాగే రాచకాలువ పనులు పూర్తి చేస్తామని, గంధమల్ల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణపూర్, చౌటుప్పల్ కు కాల్వ విస్తరించి నిరందిస్తామన్నారు. పెల్లిపాకల, గాజు పేట లిఫ్ట్ ఇరిగేషన్ నుచేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. దేవాదుల నుండి తుంగతుర్తికి సాగునీరు తెస్తామని, ఎస్సారెస్పీ ప్రాజెక్టును పునరుద్ధరణ చేసి నీళ్లు పెంచుతామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పై రెండు నెలలకొకసారి సమీక్షిస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 66.7 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని, యాసంగి ధాన్యం కలుపుకుని మొత్తం 2,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించామని, స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా ధాన్యం పండించామని, అంతేకాక సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలమూరు– రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు వంటివి పూర్తి చేయలేదని, అలాగే ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, రేషన్ కార్డుల పై దొడ్డు బియ్యం ఇచ్చారని, తాము సన్నధాన్యాన్ని ఉచితంగా 85 జనాభాకు ఆరు కేజీల చొప్పున ఇస్తున్నామని, ఎక్కువ శాతం జనాభా కు ఉపయోగపడే పథకం సన్నబియ్యం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తామని, రాష్ట్రంలో పండించిన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని, నల్గొండ నుండి ఫిలిప్పీన్స్ కు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 36 కోట్ల రూపాయలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం అదనపు బ్లాకుకు శంకుస్థాపన, సుమారు 50 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేయడం సంతోషమని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కలెక్టర్ కార్యాలయం అయిందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పెరగడం, కార్యాలయాలు పెంపు వల్ల ప్రస్తుతం ఉన్న కలెక్టర్ సరిపోదని,దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 36 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 9 నెలల్లో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే ఇది వరకే బయట ఉన్న డీఈఓ, డిఎంహెచ్ కార్యాలయాలు సైతం జిల్లాబ్ కలెక్టర్ కార్యాలయానికి వస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం సన్న బియ్యం పథకాన్ని ఇస్తున్నదని, ప్రతినెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని,దీనితోపాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులలో భాగంగా 1600 కోట్ల రూపాయలు మంజూరు చేసామని, అవసరమైతే మళ్లీ మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రణాళిక ప్రకారం జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఉద్యోగులు ఇంటికంటే ఎక్కువ సమయం కార్యాలయంలోనే ఉంటారని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదనంగా నిర్మిస్తున్న అదనపు బ్లాక్ లో 82,000 స్క్వేర్ ఫీట్లు మంచి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద 737 ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందని, ఈ ప్రాజెక్టు వల్ల 97,000 ఆయకట్టు పెరిగిందన్నారు. జిల్లాలో ఆయకట్టు పెరిగి, ధాన్యం ఉత్పత్తి నాలుగు సార్లు పెరగడం వల్ల సన్నబియ్యాన్ని ఇవ్వగలుగుతున్నామని, అలాగే మొట్టమొదటి క్రిటికల్ కేర్ యూనిట్ ను నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేశామని, ఉద్యోగులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ జిల్లాను ప్రగతి పథంలో తీసుకు వెళ్లేందుకు అందరూ చేయూతనందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం, భూ భారతి, రైతుబంధు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరో శాసనమండలి సభ్యులు నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ పేదవాడికి అందేలా చూడాలని కోరారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ తాము డిండి ప్రాజెక్టు వస్తుందని కలలో కూడా ఊహించలేదని, దీనివల్ల మూడు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, నియోజకవర్గం లో చేపట్టిన తక్కిన లిఫ్ట్ ఇరిగేషన్లు కూడా త్వరితగతను పూర్తి చేయాలని, అట్లాగే దేవరకొండలో ఆర్డిఓ, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు, రహదారులను మంజూరు చేసి పూర్తిచేయాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసికట్టుగా జిల్లాను ముందుకు తీసుకెళ్దామని అన్నారు. అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు బ్లాక్ నిర్మిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు సాహసోపేత నిర్ణయం అని, అలాంటి పౌరసరఫరాల మంత్రి జిల్లాలో ఉండడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్, డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు. సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రదర్శన ఇచ్చారు.














## ఇందిరమ్మ ఇండ్ల జాబితా పరిశీలన



**చౌటుప్పల్, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ) :** ఇందిరమ్మ ఇండ్ల జాబితా ను పునః పరిశీలిస్తున్నట్లు చౌటుప్పల్ ఎంపీడీఓ బొజ్జ సందీప్ కుమార్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా సోమవారం పంతంగి గ్రామంలో ఎంపీడీవో సందీప్ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారుల గడపగడపకు తిరుగుతూ ఇండ్లు, ఇంటి స్థలాలను పరిశీలించి వివరాలు సేకరిస్తున్న మన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెహల్గామ్ అమరులకు ఘన నివాళి




**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):** కాశ్మీర్ లో జరిగిన పెహల్గా మ్ ఉగ్రవాద దాడికి నిరసనగా జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని చైతన్య నగర్ చౌదరి ఫంక్షన్ హాల్ లో మృతులకు నివాళులు అర్పించారు. పతంజలి నిత్య యోగా సభ్యులు కలిసి చేపట్టిన ఈ కార్యక్రమం లో జాతీయ జెండాలుచేతబూని భారత్ మాతకి జై అనే నినాదంతో క్యాండిల్స్ తో నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ టూరిస్టులపై దాడి పిరికిపందల చర్య అని దమ్ముంటే పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత్ తో ప్రత్యక్ష యుద్ధం చేయాలని,అమాయకుల ప్రాణాలు తీయడం అల్లాకు ఇష్టముండదని, అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పవిత్ర గ్రంథం చెబుతుందన్నారు. భారతీయులమైన రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న జనయేత్రీ సభ్యులు భారత ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికి అయినా సపోర్ట్ చేస్తామని,అవసరమైతే పాకిస్తాన్తో యుద్ధానికి అయినావెనకాడమని,ప్రాణ త్యాగాలకైనా వెనకాడ పోమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు అహ్మద్,జిల్లా సెక్రెటరీ తాజ్ బాబా,జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు అమీర్ అలీ, హుస్సేన్, ప్రవీణ్, శ్రీనివాస్, యాదగిరి, మన్సూర్ అలీ, పోగుల సందీప్,షాహీర్,జాకీర్,కొత్తపల్లిసైదులు,నాగేందర్,సుజాత,జ్యోతి,రమ,అలివేలు,కువారి,బిబి,వరలక్ష్మి,మదీహా,పద్మ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ను సందర్శించిన ఆర్డీవో



**చౌటుప్పల్, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ) :** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ అవరణంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆర్డివో శేఖర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు వివరాలను నిర్వకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడాతు..ఒక్క రైస్ మిల్లుకు 8 సెంటర్లకు ధాన్యం దిగుమతి చేయడానికి రెండు రోజుల సమయం పడుతుందని పొంచంపల్లి మండలంలోని రైస్ మిల్లులను కేటాయించాలి ఆర్డీఓ ను కోరారు. ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఆర్ఐ సుధాకర్ రావు,పిఏసిఎస్ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# అమరవీరుల స్మారక భవనాన్ని కోమటి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో పుననిర్మాణం

### - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభం









**నల్గొండ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవన పున నిర్మాణం ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యతిదిగా మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, యం.యల్.సి శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో, కలిసి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో అమరవీరుల స్మారక భవనాన్నీ నూతన హంగులతో తీర్చి దిద్దినందుకు జిల్లా పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో గోనా రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, సిఐలు రాఘవ రావు, రాజశేఖర్ రెడ్డి, ఆది రెడ్డి, రాజశేఖర్, కొండల్ రెడ్డి, ఆర్.ఐ సంతోష్, ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 28 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# కుక్కల బెడదను అరికట్టండి...!

### - కమిషనర్ కు కాలనీవాసుల వినతి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ):** తమ కాలనీ లో కుక్కల బెడదను నివారించాలని పట్టణంలోనిసీతారాంపురం కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ కు వినతిపత్రం అందజేశా రు. పట్టణంలోని 28, 43 వార్డుల పరిధిలోని సీతారాంపురంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, నిత్యం కుక్కలు సంచరిస్తూ జనాలపై దాడులకు పాల్పడుతున్నాయని కాలనీ వాసులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళలో ఆయా ప్రధాన కూడలలో కుక్కలు ఉండడం వల్ల అటుగా వచ్చి వెళ్లే మహిళలు, చిన్నారులు, వృద్ధులపై ఎగబడి దాడి చేసి గాయపర్చుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం స్కూళ్లకు సెలవులు ఉండటం వల్ల చిన్న పిల్లలు కాలనీలో ఆడుకునే సమయంలో కుక్కలు దాడులు చేసి పిల్లలను గాయపరుస్తున్నాయని పేర్కొన్నారు. వీధి కుక్కల వలన కాలనీ ప్రజలు బయటికి వచ్చేందుకు భయపడుతున్నామన్నారు. వీటి వలన రేబీస్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. కుక్కలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వెంటనే నిర్మూలించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీనాయకులు మాక్దుం పాషా, ఖాదర్, ఆయూబ్, కాలనీ వాసులు మార్కస్ పాషా, షకీల్, షఫీ, యూనిస్, మొయిజ్, సాదిక్, నయీమ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘోరం.... కుక్కదాడిలో బాలుడికి తీవ్రగాయం

### - సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు





**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి):** ఇంటి లోపల వరండాలో ఆడుకుంటున్న మూడు సంవత్సరాల బాలుడు పై కుక్క దాడి చేసికరిచింది. ఈ సంఘటన సోమవారం కోదాడ పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్ లో చోటు చేసుకుంది. ఖమ్మం క్రాస్ రోడ్ లో 18 వ వార్డులో నివాసముంటున్న కొండపల్లి రవి కుమారుడు కొండపల్లి వర్షిత్ ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నాడు. అకస్మాత్తుగా గేటు కింద నుండి వచ్చిన కుక్క బాలుడు పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో తల్లిదండ్రులలో హుటాహుటిన కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చిన్నారిని తీసుకెళ్లారు. ఇదే కుక్క గణేష్ నగర్ తిలక్ నగర్ ఖమ్మం క్రాస్ రోడ్ లోని సుమారు 17 మంది పై ఒకేరోజు దాడి చేసినట్లుగా సమాచారం. కుక్కలు విపరీతంగా రోడ్లపై తిరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు వాటినీ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇటీవల కుక్కదాడిలో రాష్ట్రవ్యాప్తంగా అనేక మరణాలు నమోదు అవుతున్నాయి. అయినా అధికారులు మొద్దు నిద్ర వేయడం లేదని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు:చిరుమర్తి లింగయ్య

**-కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా పటాపంచలు అయ్యాయి**

**- కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైంది**



**నకిరేకల్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న ఉదయం నుండి ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నాయకులు,కార్యకర్తలకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెల్పిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం నాడు నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టింది. అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు. సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారు. బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసింది. సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సంకుచిత బుద్ధిని మరోసారి కాంగ్రెస్ బయట పెట్టుకున్నది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు,బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారు. కేసీఆర్ సభ గ్రాండ్ సక్సెస్ తీవ్ర అసహనంలో రేవంత్ రెడ్డి ఉన్నారు. లక్షల్లో వచ్చిన జనాలను చూసి నివ్వెరపోయిన రేవంత్,కాంగ్రెస్ మంత్రులు. తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారు. ఇది ఆరంభం మాత్రమే, ప్రజలను నమ్మించి నయవంచన చేసిన మీ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనది. సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన తెలంగాణ బిడ్డలకు మరొక్కసారి ధన్యవాదాలు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేధిస్తున్న లారీల కొరత

**- ఆరు వేల నుంచి ఏడు వేల క్వింటా దాన్యం సేకరణ**

**- సమస్యలు పరిష్కరిస్తామన్న పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి**



**నాంపల్లి, ఏప్రిల్, 28 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు 6000 నుంచి 7000 క్వింటాళ్ల వరకు ధాన్యం కొనుగోలు చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో గోనె సంచుల, లారీల కొరత ఉండడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ రైతులతో మాట్లాడి ధర్నా విరమింప చేశారు. ఇప్పటికే 400 బస్తాల్లో ధాన్యం నింపి ఉందని, వర్షం వస్తే దాన్యం తడుస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. త్రాగునీరు సరిపడ లేవని, నీడ లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో చైర్మన్ మీడియాతో మాట్లాడారు. నాలుగు లారీలకు సరిపడా బస్తాల్లో ఎత్తిన ధాన్యం సిద్ధంగా ఉందని, లారీలు రాక కొరత ఉందన్నారు. మార్కెట్లో ఇంకా పదివేల క్వింటాల ధాన్యం స్టాక్ ఉందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందొద్దని, ప్రతి వరి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఇట్టి విషయమై పై అధికారులకు విన్నవించామని రోజుకు నాలుగు లేదా ఐదు లారీలు, గోనె సంచులు కొనుగోలు కేంద్రానికి పంపించాలని తెలిపినట్లు వెల్లడించారు. త్రాగునీరు అధికంగా తెప్పిస్తామని చెప్పారు. రైతులు సమస్య ఉంటే అధికారులకు తెలపాలని, అంతే తప్ప రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహిస్తే ఏం ప్రయోజనం ఉంటుందని, రైతులు, ప్రజలు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు ఇంచార్జ్ నితీష్, సిబ్బంది శ్రీరాములు, శేషారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**-రైతులకు శాశ్వత భూ సమస్యల పరిష్కారానికై భూభారతి చట్టం**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**హుజూర్ నగర్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** ధరణిలో భూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రోజులు ఎదురు చూడాల్సి వచ్చిందని, రైతుల సందేహాలను నివృత్తికి రాష్ట్రప్రభుత్వం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమలు పరిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని వాటి నియమాలను కూడా తెలిపిందని ఈ విధానం ద్వారా సులువుగా భూ సమస్యల పరిష్కార మార్గం చూపేలా భూభారతి చట్టం ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికె నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతిచట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికె ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భుములకు సంబంధించిన ప్రతి సమస్యను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులుతో కూడిన మ్యాప్ పొందుపరిచనున్నట్లు తెలిపారు. అలాగే భవతి చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో జరిగిన కమిటేషన్ల పై అప్పిల్ చేసుకునేందుకు ధరణిలో అవకాశం లేదని కానీ భూభారతిలో ముటేషన్ల పై అభ్యంతరాలు ఉంటే రెండు అంచెలుగా అప్పిల్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు.



త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారం చేసి మిగిలిన వాటిని భూభారత్ ద్వారా పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. భూభారత్ చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి పూర్తిగా అవగాహన కల్పించామన్నారు. ముందుగా ఆర్డిఓ శ్రీనివాసులు భూభారతిలోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. అనంతరం తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. సమావేశం పూర్తి అయిన తరువాత రైతులు తమ సమస్యలను తెలిపే నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ముఖ రాధికఅరుణ్ కుమార్, డి సి సి బి డైరెక్టర్ డి వెంకటేశ్వర్లు, డిఎఒ రాజేందర్ రెడ్డి, ఏ డి ఏ రవి, ఇన్చార్జి తాసిల్దార్ నాగేందర్, ఎంపీడీవో లావణ్య ,పిఎసిఎస్ చైర్మన్లు శౌర రెడ్డి, జి నాగేందర్, గోపాలరావు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు ఆసరా సి ఎం ఆర్ ఎఫ్

**-ఎమ్మెల్యే చేతులమీదుగా పలువురికి చెక్కులు పంపిణీ**





**మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజాజ్యోతి ):** ఆపదల పాలైన పేదవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా ఉంటుందన్నారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). సోమవారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి , పాతూరి ప్రసాద్, వార్డు అధ్యక్షుడు పండగ శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన పలువురు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. యాతం లింగరాజుకు 60 వేలు, వెలగపూడి సునంద కు 60 వేలు, పూల కొండమ్మకు 50 వేలు, పాగా శ్రీనివాస్ 27 వేలు, మాతంగి మంగమ్మకు 20 వేలు, మన్నెం రాధికకు 60వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం పేరిట ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి పైరవీలకి తావు లేకుండా పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయటం గొప్ప వరమన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత తమ ప్రభుత్వాన్ని దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బాపూజీ నగర్ నాయకులు మన్నెం శ్రీనివాసరావు, గాడిపర్తి ఏడుకొండలు, గుండాల అంజి యాదవ్, కొనకంచి వీర రాఘవులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మృతుని కుమార్తె-కుమారుడు పేరిట ఫిక్స్డ్ డిపాజిట్




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)** మృతుని కుమార్తె-కుమారుడు పేరిట ఫిక్స్డ్ డిపాజిట్ చేసి పలువురు మానవత్వం చాటుకున్నారు. వివరాలలోకి వెళితే భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన కొండ ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా సోమవారం రోజున మృతుని కుటుంబానికి వాట్సాప్ గ్రూప్ తో పాటుగ్రామానికి చెందిన మిత్రులు కలిసి సేకరించిన రూ. 3 లక్షల పదివేలు మృతుని కుమార్తె, కుమారుడు పేరిట స్థానిక పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసిన ఆ పత్రాలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలీ షరీఫ్, రావుల శ్రీను, కుంటోళ్ల మహేష్ కుమార్ గౌడ్, రేగొండ రమేష్, ఏనుగు బాల్ రెడ్డి, చెరుకు గణేష్. ఏనుగు జగన్ రెడ్డి, సుంకరి రమేష్, రావుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మిర్యాలగూడ, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్ళపాడు – తడకమళ్ళ రోడ్డు లో సోమవారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. కంపల్లిగూడెంకు చెందిన కంభంపాటి తిరుపతయ్య తన ట్రాక్టర్లు ఇలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుండడంతో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు డాక్టర్ ను స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## అనుమానాస్పదంగా తాపీ మేస్త్రి మృతి



**మునుగోడు ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి )** మునుగోడు మండల పరిధిలోనీ ఎస్సై ఇరుగు రవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామానికి చెందిన పత్తిపాటి హజరత్, వయసు : 40 సంవత్సరాలు, కులం : కుమ్మరి, వృత్తి : తాపీమేస్త్రి అనే అతనికి అందజా 18 సంవత్సరాల క్రితం మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామానికి చెందిన కంభంపాటి లక్ష్మమ్మ తో వివాహం అయింది. అతను వివాహం అయినప్పటి నుండి కల్వలపల్లి గ్రామంలోనే ఉంటున్నాడు. వారికీ ముగ్గురు పిల్లలు సంతానం. అయితే సదరు పత్తిపాటి హజరత్ తేది 26.04.2025 రోజు నాడు ఇంటి నుండి వెళ్ళిపోయి తిరిగి రాలేదు. తదుపరి నిన్న అనగా తేది 27.04.2025 రోజు సాయంత్రం అందజా 5 గంటల సమయంలో కల్వలపల్లి గ్రామ శివారులో ని ముత్యాలమ్మ గుడి సమీపంలో శవమై కనిపించగా, ఇట్టి విషయంలో పత్తిపాటి హజరత్ తల్లి ఈరమ్మ పిర్యాదు ఇవ్వగా, అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నాం.

## ఇందిరమ్మ ఇండ్ల అనర్హుల ఎంపికలపై - సిపిఎం ధర్నా



**చండూరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** చండూరు మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం నాయబ్ తాసిల్దార్కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ మాట్లాడుతూ,అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఆన్లైన్ సిస్టం లేక కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా దరఖాస్తు చేసుకున్న వారికి ఇల్లు ఇవ్వడం జరిగినది. కానీ అట్టి ఇందిరమ్మ ఇళ్లను అధికారులు గుర్తించకుండా గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు చెప్పినట్టుగా నిరుపేదలను గుర్తించకుండా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై సర్వే చేస్తున్నట్టుగా గ్రామాలలో ప్రజలకు సమాచారం ఇవ్వకుండా అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపడుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిరుపేదలను అధికారులు గుర్తించి అర్హులైన వారికి తప్పనిసరిగా ఇండ్లు ఇవ్వాలని స్పష్టంగా మన మునుగోడు సభలో చెప్పడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ధనంజయ అన్నారు. ఇందులో భాగంగా సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం

**సహకరించిన నల్గొండ జిల్లా నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు...**

**-రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి...**

**అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు...**

**కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారు.**

**-తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటరు..**

**-విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..**



**దేవరకొండ, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నల్గొండ జిల్లా నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం దేవరకొండ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ........రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి అని ఆయన తెలిపారు .కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టింది అని ఆయన అన్నారు. అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు అని ఆయన అన్నారు. సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 20,25 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిన కాలినడకన సభకు చేరిన బిఆర్ఎస్ శ్రేణులు అని ఆయన తెలిపారు . అన్నిదారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ట్రాఫిక్ జాం పేరిట సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారు అని ఆయన తెలిపారు. ఆర్టీవో అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారు అని ఆయన అన్నారు. స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారు అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసింది అని ఆయన తెలిపారు. సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సంకుచిత బుద్ధిని మరోసారి కాంగ్రెస్ బయట పెట్టుకున్నది అని ఆయన తెలిపారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారు అని ఆయన అన్నారు. తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారు అని ఆయన అన్నారు. ఇది ఆరంభం మాత్రమే, ప్రజలను నమ్మించి నయవంచన చేసిన మీ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనది అని ఆయన అన్నారు. సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన నల్గొండ జిల్లా బిడ్డలకు మరొక్కసారి ఆయన ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,నీల రవికుమార్, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

# టూరిస్టులపై దాడి హేయమైన చర్య

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):** కాశ్మీర్ టూరిస్టులపై దాడి హేయమైన చర్య అని నేషనల్ హ్యూమన్ రైట్స్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి అన్నారు. ఉగ్రవాదుల మూకలు పహల్గంలోని పర్యాటక స్థలంలో సుమారు 28 మంది భారతీయ పౌరులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ సూర్యపేట లో నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశానుసారం ఉగ్రవాదం నశించాలి అంటూ సోమవారం రాత్రి కొత్త బస్టాండ్ వద్ద కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న జమ్ము కాశ్మీర్ ను పాకిస్తాన్ ముసుగులో ఉగ్రవాదులు దాడికి పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని తెలిపారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలని ఉగ్రవాదులు ఈ చర్యలకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉగ్రవాదులను తుద ముట్టించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషించడాన్ని ప్రపంచ దేశాలు ఖండించాలని తెలిపారు. ఉగ్రవాదులు కాల్చే సమయంలో భారతీయ పౌరులను మతాన్ని నిర్ధారిస్తూ ఈ చర్యకు పాల్పడటం అమానవీయ చర్యని అభివర్ణించారు. పాకిస్తాన్ ఉగ్రవాదం పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడటాన్ని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పర్వతం కోటా చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెహిందికార్ సందీప్, అధికార ప్రతినిధి నామ వేణు, టౌన్ అధ్యక్షులు నెల్లుట్ల వెంకటేశ్వరరావు, బాణాల ముఖేష్, బొల్లెద్దు ప్రసాద్,నాగరాజ్,శ్రీను,ధరావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ లో హద్దులు ఏర్పాటు

**నాగారం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి.** నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం రెవెన్యూ శివారులో బిక్కేరు వాగులు లో మన ఇసుక మన వాహనం పాలసీ లో హద్దులు దాటి ఇసుకను తోడుతున్నారని శనివారం పర్మిషన్ ఒకచోట ఎత్తేది మరోచోట అనే కథనం ప్రజా జ్యోతి పత్రికలో రావడంతో సోమవారం స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్య డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రకాష్ ఆధ్వర్యంలో భిక్కేరు వాగులో సర్వే చేసి జాజిరెడ్డిగూడెం నాగారం మండల ల మధ్య హద్దులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విచారణలో హద్దులు దాటి ఇసుక ఎత్తినట్లుగా నిర్ధారణ అయిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల రైతులు వాదోపవాదాలకు దిగినట్లుగా సమాచారం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి హద్దులు దాటి ఇసుక తోడుతున్న వారిని అక్కడ నుండి పంపించేశారు. ఇసుక రీచ్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఆర్వో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే హద్దులు దాటి ఇసుకను ఎత్తారని రైతులు ఆరోపిస్తున్నారు. హద్దులు నిర్వహించారు సరే నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన ఎస్ ఆర్ ఓ పై చర్యలు ఏవని రైతుల ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మన ఇసుక మన పాలసీ ద్వారా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యలో ఇసుక రవాణా జరగాలి కానీ ఎస్ ఆర్ ఓ నిర్లక్ష్యంతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా జరగడం గమనార్హం. జిల్లా అధికార స్పందించి మన ఇసుక మన పాలసీ ని పటిష్టం చేయాలని రైతుల కోరారు. వారి వెంట ఆర్ ఐ అల్లావుద్దీన్ సర్వేయర్ సాయి కృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఉగ్రదాడిలో మృతులకు నివాళులు




**చౌటుప్పల్, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి )** కాశ్మీర్‌లోని పహల్గామలో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ దేవలమ్మ నాగారం లో కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ తీశారు. భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేస్తూ ఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను మట్టి కరిపించాలని పేర్కొన్నారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరకాంతం జంగారెడ్డి, సురుగు శ్రీనివాస్,రసాల జంగయ్య,బొమ్మ మైసయ్య,పన్నాల రాజు రెడ్డి, డబ్బికర్ ఈశ్వర్, బిట్టు రాము, గట్టు పవన్,పిన్నింటి నవీన్, కోయిగూర రాజేష్, కానుగు యాదయ్య, కొండ శివ సాయి, చింతల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి పరామర్శ



**నాంపల్లి, ఏప్రిల్ , 28 (ప్రజా జ్యోతి):** మండలంలోని మాందాపురం గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ డైరెక్టర్ మారేపాకుల ఆంజనేయులు గౌడ్ తండ్రి స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. వారితోపాటు స్థానిక మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి, మండల నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు,,అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మాల్ మార్కెట్, డైరెక్టర్ పూల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు గాదేపాక రాజు కామిశెట్టి నాగరాజు, పాల్గొని పరామర్శించారు.

## పోలీసుల కార్డెన్ సెర్చ్

**- 58 ద్విచక్రవాహనాలు, ఒక ఆటో సీజ్**

**శాంతి భద్రతలకు విఘూతం కలిగిస్తే కఠినంగా శిక్షిస్తాం - సీఐ రజిత రెడ్డి**

**పోలీస్ కమ్యూనిటీ బృందం కళాజాత ప్రదర్శన**





**చింతలపాలెం ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలంలో అత్యంత సమస్యాత్మకమైన కిష్టాపురం గ్రామంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 58 ద్విచక్ర వాహనాలను ఒక ఆటో సీజ్ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ పోలీసు బృందం, కళా జాత ప్రదర్శించారు. అనంతరం సీఐ రజిత రెడ్డి కిష్టాపురం గ్రామస్తులు తో మాట్లాడుతూ గ్రామంలో గ్రూపు తగాదాలు పెట్టుకోవద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తామని, వాహనాలను నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సైబర్ నేరాలు మరియు డయల్ 100 ల పై అవగాహన కల్పించారు. ఈ కార్డాన్ సెర్చ్ లో ముగ్గురు ఎస్సైలు, 60 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు మూసివేతకు ఐక్యమత్తంగా కదిలిన మహిళలు

- పెదకాపర్తిలో మద్యం దుకాణాల బందు కోసం మహిళల ర్యాలీ
- గ్రామంలో యదేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ
- వారం రోజుల్లో మద్యం షాపులు మూసివేయాలి
- గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మహిళల నిరసన





**చిట్యాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం, పెద్దకాపర్తి గ్రామంలో బెల్ట్ షాపులపై మూసివేయాలని మహిళా సంఘాలు నడుం బిగించాయి సోమవారం నాడు మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి మద్యం అమ్మే దుకాణాలు బందు చేయాలని జరిగింది. గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. తదనంతరం మాట్లాడుతూ గ్రామంలో 17 నుంచి 20 బెల్ట్ షాపులు ఏదేచ్ఛగా నిర్వహిస్తున్నారు దీని వలన ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని యువత గంజాయికి కు మద్యానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాపోయారు గ్రామంలోని బెల్ట్ షాపులు మూసివేయాలని కోరారు. బెల్ట్ షాప్ యాజమాన్యానికి వారం రోజుల్లోగా గ్రామంలోని బెల్ట్ షాపులు మూసివేయాలని లేనియెడల తమ కార్యాచరణ ప్రకటించి ముందుకు వెళ్తామని తెలిపారు ఇప్పటికైనా గ్రామంలోని యువత నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెల్ట్ షాపులను మూసి వేయడానికి సహకరించాలని కోరారు. అలాగే గ్రామంలో గంజాయికి అలవాటు పడ్డ యువత ప్రక్కదోవ పట్టకుండా పోలీసులు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మమత,లక్ష్మి, లక్ష్మమ్మ సుగుణమ్మ అనురాధ ఎట్టమ్మ అలివేలు మల్లీశ్వరి స్వాతి యాదమ్మ మల్లమ్మ సైదమ్మ శ్రావ్య సుభద్ర లావణ్య మౌనిక చంద్రమ్మ పార్వతమ్మ మంజుల ఇంద్రమ్మ పాపమ్మ జయమ్మ బుచ్చమ్మ పార్వతమ్మ మౌనిక మంజుల తదితరులు పాల్గొన్నారు.

### గ్రామంలో 17 పైగా బెల్టు షాపులలో మద్యం అమ్ముతున్నారు.



గ్రామంలోని యువతతో పాటు పెద్దవారు సైతం మద్యం, గంజాయి, తదితర మాద కద్రవ్యాల బారినపడి అనారోగ్యం పాలవ ుతున్నారు. ఆర్థికంగా నష్టపోత ు న్నారు. ఇప్పటికైనా గ్రామంలోని బెల్టు షాపులను అరికట్టాలని గ్రామ మహిళల ం తా కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అధికారులు ఈ విషయాన్ని పరిష్కరించి మద్యం షాప ులను, అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ లేనియెడల మహిళల ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

**- లక్ష్మి , గ్రామస్తురాలు**

# ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యాన్ని సహించబోము

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండలంలోని శేరి లింగోటం, చెట్ల చెన్నారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ శేరి లింగోటం లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనికి చేయగా అక్కడ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల లారీలు సరిగా రావటం లేదని తెలుసుకున్నారు. దీనిపై ఆమె కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కాంట్రాక్టర్ కు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అవసరమైన వాహనాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని చెప్పారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే రికార్డుల నిర్వహణను సరిగా నిర్వహించాలని కూడా చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ చెట్ల చెన్నారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ కూడా రికార్డులను సరిగా నిర్వహించకపోవడం పట్ల సెంటర్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యవేక్షణ సైతం సరిగా లేదని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి ఘన సన్మానం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 28, ( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఎన్.సుమబాల ఖమ్మం జిల్లా జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ అయ్యారు. సత్తుపల్లి వెళ్తున్న సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతిరెడ్డి, కార్యవర్గం, న్యాయవాదులు జడ్జిని సోమవారం ఘనంగా సన్మానించారు, ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి జి. వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, ఇతర సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు సిహెచ్ రఘురామారావు, కే శ్రీనివాస్ రెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, ఎజిపి గోదాల వెంకటరెడ్డి, న్యాయవాది రాయారపు భాస్కర్ పాల్గొన్నారు.